గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.వి.రామసుబ్రమణియన్

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి జె.ఉమాదేవి

అప్పీల్ సూట్ సంఖ్య 959/2018

**తీర్పు:(గౌరవనీయ** న్యాయమూర్తి *శ్రీ.వి. రామసుబ్రమణియన్ గారిచే వెలువరించబడినది)*

1. ట్రయల్ కోర్టువారు చట్టములోని ఆర్డర్ VII, నిబంధన 11 సి.పి.సి. ప్రకారము ప్లైంట్ ను త్రోసిపుచ్చుచూ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ, ఈ అప్పీలు దాఖలు చేయబడెను.

2. అప్పీలుదారు తరపు న్యాయవాది శ్రీమతి కె . పల్లవి మరియు ప్రతివాది తరపు న్యాయవాది శ్రీ వెంకటరెడ్డి దొంతిరెడ్డి యొక్క వాదనలు వినియున్నాము.

3. తేది. 31-08-2015 నాటి విక్రయ ఒప్పందము ప్రకారము బయానాగా చెల్లించిన సొమ్మును వాపసు ఇవ్వమని కోరుతూ , అప్పీలుదారు ఓ.ఎస్.సంఖ్య 30/2016ను దాఖలు చేసెను . ఈ సూట్ లో సమన్లు అందుకొనిన తరువాత ప్రతివాది /ప్రతివాది సూటును రద్దు పరచగోరి , ఆర్డర్ VII నిబంధన 11 సి.పి.సి క్రింద ఐ .ఎ.సంఖ్య.187/2016 దరఖాస్తును దాఖలు చేసెను .అట్టి దరఖాస్తును ట్రయల్ కోర్టువారు ఆమోదించుట వలన అప్పీలుదారు పైన చెప్పబడినరెగ్యులర్ అప్పీలును దాఖలు చేసెను.

4. తాత్కాలిక ఉత్తర్వుల నిరోధము కొరకు ఐ .ఎ.సంఖ్య.2/2018 మా మందు విచారణకు వచ్చినపుడు , పైన చెప్పిన అప్పీలులోని వివాదాంశము చాలా చిన్నదిగా మాకు తోచినది.కాబట్టి, ఇరువైపుల న్యాయవాదులను పిలిచి , అప్పీలును మాత్రము వాదించమని కొరితిమి . దానికి వారిరువురు అంగీకరించి అప్పీలులోని , అర్థమైన విషయముల గూర్చి మాత్రమే వాదనలు వినిపించిరి.

5. ఒప్పందమును పొందినవాడు నిర్ణీతమైన ప్రక్రియ కొరకు సూట్ దాఖలు చేయకుండా బయానాగా చెల్లించిన సొమ్మువాపసు చేయమని సూట్ వేయుటకు హక్కులేదు , ఈ ఒక్క కారణము పైననే ఆర్డర్ VII నిబంధన 11 సి.పి.సి. ప్రకారము దాఖలు చేయబడిన దరఖాస్తును ఆమోదిస్తూ , సూటును ను రద్దు చేసిరి.

ఇట్టి వాదనను నిర్ణీత ఉపశమన చట్టము , 1963 (స్పెసిపిఫ్ రిలీఫ్ ఏక్ట్ ) (క్లుప్తముగా 'చట్టము')లోని విభాగము 22(2) ప్రకారము ప్రతివాది లేవనెత్తెను. అదృష్టవశాత్తూ వాస్తవ విషయాల గూర్చి ప్రస్తుత అప్పీలుకు సంబంధించి, ఎలాంటి విభేధాములు లేవు. ఎందుకనగా ఆర్డర్ VII నిబంధన 11 సి.పి.సి. ప్రకారము దాఖలు చేయబడిన దరఖాస్తు చట్టము యొక్క ప్రశ్నపై ఆధారపడి వేసినది .అందువలన విక్రయ ఒప్పందము ప్రకారము చెల్లించిన సొమ్మును వాపసు కోరుతూ వేసిన సూట్ ఒప్పందము యొక్క నిర్ణీత ప్రక్రియ కొరకు మనవి చేస్తూ , సూట్ దాఖలు చేయకపోతే సొమ్ము వాపసు కోరుతూ వేసిన సూట్ సమర్ధించదగినదేనా ?కాదా! కాబట్టి, పై అప్పీలులో ఈ ఒక్క అంశము గమనించదగినది.

విభాగము 22 యొక్క స్పెసిఫిక్ రిలీఫ్ ఏక్ట్ (నిర్ణీత ఉపశమన చట్టము ) 1963, ఈ క్రింది విధముగా నున్నది.

"22. స్వాధీనము మరియు విభజన పరంగా ఉపశమనమును మంజూరు చేయుటకు అధికారము ఉన్నది .బయానాగా చెల్లించిన సొమ్మును వాపసు చేయుటకు మిగతా వాటి గూర్చియు అధికారము కలదు. ---

(1) సివిల్ (ప్రోసీజరు కోడ్ , 1908 (5/1908)లో ఇమిడియున్న దానికి వ్యతిరేకముగా ఏ విషయమున్ననూ , అట్టి దానిని నిరోధించును . అనగా, ఎవరైననూ కాంట్రాక్టులోని నిర్ణీత ప్రక్రియ ప్రకారము స్థిరాస్తుల బదిలీని కోరుచూ సూట్ దాఖలు చేసినపుడు, అది సరియైన కేసు అయినపుడు.

(a) (ఎ) ఆస్తి స్వాధీనము లేక విభజన మరియు ఆస్తి యొక్క ప్రత్యేక స్వాధీనము

అట్టి ప్రక్రియకు తోడుగా కోరినపుడు; లేక

(బి) వేరే ఏదైనా , ఉపశమనమునకు అతడు అర్హుడని కోరినపుడు , బయానా సొమ్మును వాపసు కోరినపుడు లేక అట్టి సొమ్మును డిపాజిట్ చేసినపుడు , ఒకవేళ నిర్ణీత ప్రక్రియ కొరకు అతను హక్కుగా కోరినది నిరాకరించబడినపుడు .

(2) హక్కుగా కోరినది ప్రత్యేకముగా పేర్కొనకపోతే , ఉప విభాగము (1)లోని క్లాజ్ (ఎ) మరియు క్లాజ్ బి క్రింద కోర్టు ఎలాంటి ఉపశమనమును మంజూరు చేయదు.

ఒకవేళ వాది అట్టి ఉపశమనమును సూటు లో కోరనప్పుడు , కేసు విచారణ జరుగు ఏ దశలోనైననూ కోర్టువారు సూటు ను సవరించుటకు వాదికి అనుమతి నొసగును , అయితే అట్టి సవరణ అతను హక్కుగా కోరు అట్టి ఉపశమనము న్యాయమైనదిగా ఉండవలెననినెడి నిబంధనకు లోబడి ఉండవలెను.

(3) ఉప విభాగము (1)లోని క్లాజు (బి) ప్రకారము కోర్టుకు ఉపశమనమును మంజూరు చేయు అధికారము కలదు . విభాగము 21 ప్రకారము నష్టపరిహారమును మంజూరు చేయునపుడు కోర్టు యొక్క అధికారము ఎలాంటి దురభిప్రాయమునకు లోను కాకూడదు.”

3. ఒక వ్యక్తి నిర్ణీత ప్రక్రియ అమలు చేయుట కొరకు సూట్ దాఖలు చేసినపుడు అట్టి మరి కొన్ని అదనపు ఉపశమనములు ఉప విభాగము 22 లోని ఉపవిభాగము (1)లో చూపిన జాబితాలోనివై యుండవలెను.మరోలా చెప్పాలంటే, చట్టములోని విభాగము 22 లోని ఉపవిభాగము (1) యొక్క క్లాజులు (ఎ) మరియు (బి) లో చెప్పిన జాబితాలో పొందుపర్చిన ఉపశమనములే అదనముగా నిర్ణీతప్రక్రియ అమలుకు చేర్చవలెను .“ఎవరైన వ్యక్తి , కాంట్రాక్టు యొక్క నిర్ణీత ప్రక్రియ అమలుకై సూట్ దాఖలు చేసినపుడు ” అని చెప్పుట ద్వారా ఇది తేట తెల్లమైనది . అట్టి సంగతి

చట్టములోని విభాగము 22 లోని ఉప విభాగము (1) లోని తదుపరి భాగములో కనబడుచునున్నది . అందువలన, చట్టములోని విభాగము 22లోని ఉపవిభాగము (1) పరిధిలో పొందుపర్చిన జాబితాలోని అదనపు ఉపశములను ఒక వ్యక్తి కోరుకొనవచ్చును.

3. చట్టములోని విభాగము 22లోని ఉపవిభాగము (2) ద్వారా ఒక అవరోధము ఏర్పడును .అట్టి ఆటంకము ఏమనగా, ఒక వ్యక్తి కాంట్రాక్టు యొక్క నిర్ణీత ప్రక్రియ అమలు కొరకు కేసు వేసినప్పుడు , అతనికి మిగిలిన అనదనపు ఉపశమనములు మంజూరు చేయబడవు .కానీ, అటువంటి ఉపశమనముల కొరకు అతడు కేసు వేసినపుడు మాత్రమే అవి మంజూరు కాబడును . చట్టములోని విభాగము 22లోని ఉపవిభాగము (2) యొక్క నిబంధన మేరకు , కేసు విచారణలో నున్నప్పుడు ఏ దశలోనైననూ వాటిని సవరణ చేయుటకు వీలు కల్పించబడినది , తద్వారా చట్టములోని విభాగము 22లోని ఉప విభాగము (1)లోని క్లాజులు (ఎ) మరియు (బి)లో పేర్కొనిన అదనపు ఉపశమనముల కొరకు విన్నపములో చేర్చవచ్చును .మరో విధముగా చెప్పాలంటే , కేసు వేసినపుడు మొదటి సారే అదనపు ఉపశమనముల గూర్చి విన్నపము చేయనట్లైతే , అట్టి అదనపు ఉపశమనములు పొందకుండా చట్టములోని విభాగము 22, విభాగము2 ఆటంకపర్చును.ఇట్టి నిబంధన ఒక వ్యక్తి నిర్ణీత ప్రక్రియ అమలు కొరకు కేసు వేయుటకు మరియు సరియైన సవరణను కేసు విచారణ సమయములో ఏ దశలోనైననూ చేయుటకునూ మరియు చట్టములోని విభాగము 22,ఉపవిభాగము (1)లోని క్లాజులు (ఎ) మరియు (బి)లో సూచించిన అదనపు ఉపశమనములు కొరకు విన్నపమును చేర్చుటకు వీలు కల్పించుచున్నది.

4. ఆ విధముగా చట్టంలోని విభాగము 22 యొక్క పూర్తి యోచన , ఒక వ్యక్తికి హక్కుగా రాగల స్థిరాస్తుల గూర్చిన కాంట్రాక్టు యొక్క నిర్ణీత ప్రక్రియ అమలుకై కేసు వేయునపుడు దానితో పాటు వచ్చు అదనపు ఉపశమనములు చుట్టూ తిరుగుచున్నది .స్థిరాస్థి విక్రయ కాంట్రాక్టు సంబంధించిన కక్షిదారుడు నిర్ణీత ప్రక్రియ అమలును ఎంత మాత్రము కోరుకొకపోతే , అట్టి సందర్భములో, చట్టములోని విభాగము 22 అట్టి వ్యక్తి యొక్క హక్కుల గూర్చి పేర్కొనదు .నిర్ణీత

ఉపశమున చట్టము ప్రకారము నిర్ణీత ఉపశమనము కావాలనే వ్యక్తులకు మాత్రమే అట్టి చట్టము వర్తించునని గమనించవలెను.ఒక వ్యక్తి కాంట్రాక్టును త్రిప్పి వేసినపుడు మరియు కేవలము చెల్లించిన సొమ్మును వాపసు చేయమని కోరినపుడు అట్టి వ్యక్తి కాంట్రాక్టును నిర్ధిష్టముగా అమలు చేయుటకు కేసు వేసిన వ్యక్తి కానేరదు .కాంట్రాక్టును నిర్ధిష్టముగా అమలు చేయగోరి కేసు వేసిన వ్యక్తికి మాత్రమే చట్టములోని విభాగము 22 వర్తించును. అట్టి నిబంధనను నిర్దిష్ట ఉపశమనము కొరకు కేసు వేయని వ్యక్తికి వర్తింపజేసిన యెడల అది తప్పుడు నిబంధనగా ఉండును.

5. "కుచ్చుకుంజా పిల్లై వర్సెస్ " సతీయాధాస్ కేసులో తేది .20-04-2010న సి.ఆర్.పి. (పిడి) (ఎం.డి) సంఖ్య.1155/2009లో గౌరవ న్యాయమూర్తి, మద్రాసు ఉన్నత **స్థానము వారిచ్చిన తీర్పును ఆధారముగా** చూపిరి .సవరణ కోరుతూ దాఖలు చేసిన దరఖాస్తును ట్రయల్ కోర్టువారు ఆమెదించి , ఉత్తర్వులు జారీ చేసినందుకు వ్యతిరేకముగా అట్టి కేసు దాఖలు చేసిరి . వాస్తవానికి, ఈ సూట్ ను చెల్లించిన సొమ్మును తిరిగి పొందుటకు మాత్రమే దాఖలు దాఖలు చేసిరి.సవరణ కొరకు వేసిన దరఖాస్తులో , నిర్ణీత ప్రక్రియ అమలు కొరకు చేసిన మనవిని చేర్చవలెనని కోరిరి.కాబట్టి, ఆ సందర్భములో మద్రాసు ఉన్నత న్యాయస్థానమువారు ఈ విధముగా తీర్మానించిరి – చట్టములోని విభాగము 22లోని ఉపవిభాగము (2) క్రింద వీలు కల్పించే నిబంధన దీనికి వ్యతిరేక కేసుకు వర్తించును .ఉటంకించినట్టి తీర్పు ప్రతివాదికి ఏ విధముగా సహాయపడునో మాకు తెలియుట లేదు.మేము ముందు తెలిపినట్లుగా, ఒక వ్యక్తి చట్టములోని విభాగము 22, ఉపభాగము (2), క్లాజులు (ఎ) మరియు (బి)లో సూచించినట్లుగా, అదనపు ఉపశమనములు, నిర్ణీత ప్రక్రియ అమలుతో పాటు కావాలని కోరుకోకపోతే, అట్టి వ్యక్తికి అదనపు ఉపశమనములు మంజూరు చేయకుండా చట్టములోని విభాగము 22, ఉపవిభాగము (2) అవరోధము కల్పించును .చట్టములోని అట్టి విభాగము , నిర్ణీత ప్రక్రియ అమలు కొరకు కేసు వేయని వ్యక్తికి అవరోధము కల్పించదు.

మద్రాసు ఉన్నత న్యాయస్థానములో దాఖలు చేసిన కేసులో ఒక వ్యక్తి నిర్ణీత ప్రక్రియ అమలు కొరకు కేసువేయలేదు; కానీ చెల్లించిన సొమ్మును తిరిగి పొందుటకు మాత్రమే కేసు దాఖలు చేస్తూ ,

చట్టములోని విభాగము 22, ఉపవిభాగము 2లోని షరతును ఆశ్రయించి , నిర్ణీత ప్రక్రియ అమలు కొరకు విన్నపమును వారి కేసులో చేర్చవలెనని కోరిరి .అందువలన ఈ కేసు గుర్రము ముందు బండిని పెట్టినట్లుగా ఉన్నది. కాబట్టి, చట్టములోని విభాగము22, అట్టి కేసుకు వర్తించదు.ఆ కారణముచే అట్టి తీర్పు ఈ కేసులోని ప్రతివాదికి ఉపయోగపడదు.

6. ప్రతివాది చెప్పినట్లుగా ఒకవేళ అప్పీలుదారు కాంట్రాక్టు నిబంధనల ప్రకారము చెల్లించిన సొమ్మును తిరిగి పొందుటకు అర్హుడు కాకపోతే , ఈ కేసు వేరుగా ఉండేది . కానీ, ఆ విషయము విచారణ అనంతరము కోర్టు మాత్రమే నిర్ణయించగలదు.చెల్లించిన సొమ్మును వాపసు చేయుమని కేసు దాఖలు చేసినపుడు చట్టములోని విభాగము 22 అవరోధము కల్పించుననెడి కారణముతో సూట్ ను త్రోసివేయరాదు.

7. అందువలన అప్పీలు ఆమోద యోగ్యమైనది .ఆ ప్రకారము అప్పీలు అనుమతించబడినది. ట్రయల్ కోర్టు వారిచ్చిన తీర్పు మరియు డిక్రీ కొట్టివేయబడెను . కేసులోని యోగ్యతననుసరించి, పరిష్కరించుటకు కేసును ట్రయల్ కోర్టువారికి త్రిప్పి పంపడమైనది .ఖర్చుల గూర్చి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

8. సొమ్ము వాపసు పొందుటకును , ఆ విధముగా డిక్రీని పొందుటకు అప్పీలుదారు అర్హుడని మేము ఎలాంటి అభిప్రాయమును ప్రకటించలేదని విశదపర్చుచున్నాము .ఒకవేళ సూట్ ను చట్టములోని విభాగము 22 ప్రకారము త్రోసిపుచ్చవచ్చునా ? లేదా? అను ప్రశ్నపైననే మా చర్చను నిలిపివేసితిమి.

మిగతా పిటిషన్లు ఈ కేసుకు సంబంధించినవి ఏమైనా ఉంటే, అవి కూడా కొట్టివేయబడును.

**వి. రామసుబ్రమణియన్, న్యాయమూర్తి**

**జె. ఉమా దేవి, న్యాయమూర్తి**

**నవంబర్ 13, 2018**